# లేవీయ కాండము 24వ అధ్యాయము

## ప్రదీపము  కొరకు నూనె,  భక్ష్యముల కొరకు పిండి

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 – దీపము నిత్యము వెలుగుచుండునట్లు ప్రదీపము  కొరకు దంచి తీసిన
అచ్చమైన ఒలీవనూనెను తేవలెనని ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించుము.   3  ప్రత్యక్షపు గుడారములో శాసనముల అడ్డతెరకు వెలుపల
అహరోను సాయంకాలము మొదలుకొని ఉదయము వరకు  అది వెలగునట్లుగా యెహోవా సన్నిధిని  దాని చక్కపరచవలెను.  ఇది మీ
తరతరములకు నిత్యమైన కట్టడ. 4 అతడు నిర్మలమైన దీపవృక్షము మీద ప్రదీపములను యెహోవా సన్నిధిని నిత్యము చక్కపరచవలెను.
5 నీవు గోధుమలపిండిని తీసికొని దానితో పన్నెండు  భక్ష్యములను వండవలెను.   ఒక్కొక్క భక్ష్యమున సేరు సేరు పిండి యుండవలెను.
6  యెహోవా సన్నిధిని నిర్మలమైన  బల్లమీద ఆరేసి భక్ష్యములు గల రెండు దొంతులుగా వాటని ఉంచవలెను. 7 ఒక్కొక్క దొంతిమీద
స్వచ్ఛమైన సాంబ్రాణి ఉంచవలెను. అది యెహోవా యెదుట  మీ ఆహారమునకు జ్ఞాపకార్థమైన హోమముగా ఉండును. 8 యాజకుడు
ప్రతి విశ్రాంతి దినమున నిత్య  నిబంధనను బట్టి ఇశ్రాయేలీయుల యొద్ద దాని తీసికొని నిత్యము యెహోవా సన్నిధిని చక్కపరచవలెను.
9 అది  అహరోనుకును  అతని సంతతివారికి ఉండవలెను.   వారు పరిశుద్ధస్థలములో దాని తినవలెను.   నిత్యమైన కట్టడ చొప్పున
యెహోవాకు చేయు హోమములలో అది అతి పరిశుద్ధము.

**Leviticus 24:** ***Oil for the lamps, The shew-bread.*** 24:1 And the LORD spake unto Moses, saying, 24:2
Command the children of Israel, that they bring unto thee pure oil olive beaten for the light, to cause the lamps to burn
continually. 24:3 Without the vail of the testimony, in the tabernacle of the congregation, shall Aaron order it from the evening
unto the morning before the LORD continually: *it shall be* a statute for ever in your generations. 24:4 He shall order the lamps
upon the pure candlestick before the LORD continually. 24:5 And thou shalt take fine flour, and bake twelve cakes thereof: two
tenth deals shall be in one cake. 24:6 And thou shalt set them in two rows, six on a row, upon the pure table before the LORD.
24:7 And thou shalt put pure frankincense upon *each* row, that it may be on the bread for a memorial, *even* an offering made by
fire unto the LORD. 24:8 Every sabbath he shall set it in order before the LORD continually, *being taken* from the children of
Israel by an everlasting covenant. 24:9 And it shall be Aaron's and his sons'; and they shall eat it in the holy place: for it *is* most
holy unto him of the offerings of the LORD made by fire by a perpetual statute

## దైవ ధూషకుడు రాళ్లతో చావగొట్టబడవలెను

10 ఇశ్రాయేలీయురాలగు  ఒక స్త్రీకిని ఐగుప్తీయుడగు  ఒక పురుషుకిని పుట్టినవాడొకడు  ఇశ్రాయేలీయుల  మధ్యకు వచ్చెను.
11 ఆ ఇశ్రాయేలీయురాలి కుమారునికిని     ఒక ఇశ్రాయేలీయునికిని పాళెములో  పోరుపడగా  ఆ ఇశ్రాయేలీయురాలి   కుమారుడు
యెహోవా నామమును  దూషించి శపింపగా జనులు మోషే యొద్దకు వాని తీసికొనివచ్చిరి.  వాని తల్లిపేరు  షెలోమీతు;  ఆమె దాను
గోత్రికుడైన దిబ్రీకుమార్తె   12 యెహోవా  యేమి సెలవిచ్చునో  తెలిసికొనువరకు వానిని కావలిలో ఉంచిరి.  13 అప్పుడు యెహోవా
మోషేకు ఈలాగు సెలవిచ్చెను 14 – శపించినవానిని పాళెము వెలుపలికి తీసికొనిరమ్ము; వాని  శాపవచనమును వినినవారందరు వాని
తలమీద తమ చేతులుంచిన తరువాత సర్వసమాజము రాళ్లతో వాని చావగొట్టవలెను. 15  మరియు నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము
– తన దేవుని శపించువాడు తన పాపశిక్షను భరింపవలెను.    16 యెహోవా నామమును దూషించువాడు మరణశిక్ష  నొందవలెను;
సర్వసమాజము రాళ్లతో అట్టివానిని చావగొట్టవలెను. పరదేశియేగాని  స్వదేశియేగాని యెహోవా నామమును దూషించినయెడల వానికి
మరణశిక్ష విధింపవలెను. 17 ఎవడైనను ఒకనిని ప్రాణహత్యచేసిన  యెడలవానికి మరణశిక్ష విధింపవలెను.   18 జంతు  ప్రాణహత్య
చేసినవాడు ప్రాణమునకు ప్రాణమిచ్చి  దాని నష్టము పెట్టుకొనవలెను.  19 ఒకడు తన పొరుగు వానికి కళంకము కలుగజేసినయెడల
వాడు చేసినట్లు  వానికి చేయవలెను. 20 విరుగ గొట్టబడిన దాని విషయములో విరుగగొట్టబడుటయే శిక్ష. కంటికి కన్ను పంటికి పన్ను
చెల్లవలెను. వాడు ఒకనికి కళంకము కలుగజేసినందున  వానికి కళంకము కలుగజేయవలెను. 21 జంతువును చావగొట్టినవాడు దాని
నష్టము నిచ్చుకొనవలెను. నరహత్య చేసినవానికి మరణశిక్ష విధింపవలెను. 22  మీరు పక్షపాతము లేక తీర్పుతీర్చవలెను. మీలోనున్న
పరదేశికి మీరు చేసినట్టు మీ స్వదేశికిని చేయవలెను. నేను మీ దేవుడనైన  యెహోవానని వారితో చెప్పుము అనెను. 23 కాబట్టి మోషే
ఇశ్రాయేలీయులతో ఈలాగు చెప్పెను – శపించిన వానిని పాళెము వెలుపలికి తీసికొనిపోయి రాళ్లతో వాని చావగొట్టవలెను. యెహోవా
మోషేకు ఆ జ్ఞాపించినట్టు ఇశ్రాయేలీయులు చేసిరి..

***The law of blasphemy, blasphemer is stoned.*** 24:10 And the son of an Israelitish woman, whose father *was* an
Egyptian, went out among the children of Israel: and this son of the Israelitish *woman* and a man of Israel strove together in the
camp; 24:11 And the Israelitish woman's son blasphemed the name *of the LORD,* and cursed. And they brought him unto Moses:
(and his mother's name *was* Shelomith, the daughter of Dibri, of the tribe of Dan:) 24:12 And they put him in ward, that the mind
of the LORD might be shewed them. 24:13 And the LORD spake unto Moses, saying, 24:14 Bring forth him that hath cursed

without the camp; and let all that heard *him* lay their hands upon his head, and let all the congregation stone him. 24:15 And thou shalt speak unto the children of Israel, saying, Whosoever curseth his God shall bear his sin. 24:16 And he that blasphemeth the name of the LORD, he shall surely be put to death, *and* all the congregation shall certainly stone him: as well the stranger, as he that is born in the land, when he blasphemeth the name *of the LORD,* shall be put to death. 24:17 And he that killeth any man shall surely be put to death. 24:18 And he that killeth a beast shall make it good; beast for beast. 24:19 And if a man cause a blemish in his neighbour; as he hath done, so shall it be done to him; 24:20 Breach for breach, eye for eye, tooth for tooth: as he hath caused a blemish in a man, so shall it be done to him *again.* 24:21 And he that killeth a beast, he shall restore it: and he that killeth a man, he shall be put to death. 24:22 Ye shall have one manner of law, as well for the stranger, as for one of your own country: for I *am* the LORD your God. 24:23 And Moses spake to the children of Israel, that they should bring forth him that had cursed out of the camp, and stone him with stones. And the children of Israel did as the LORD commanded Moses.